

# పట్నమొచ్చిన పిల్లె

**భూపాల్ · లేఖా నవలిక**

20.11.80 గురువారం

నా చంద్రం!

నీ ఉత్తరం ముట్టి పదిరోజులైంది. వాదీ నీకు అంది పదిరోజులే అయ్యుండాలే. నువ్వు ఒస్తవు గదా అని నేను, మా నాయిన కెట్లుందో మేమే ఒస్తంగదా అని నువ్వు నూసుకుంట ఎక్కడోళ్ళ మక్కడనే వున్నం. ఈ పదిరోజుల్ల బాధ పడే మనసుతోడు నా శరీరం కూడ బాధ పడ్డది. మనం కలుసుకునేది అద్దంల నీడ కాశపడ్డట్టే ఐంది.

నాయినను ఈడ వుంచితే మనకు దక్కుతట్టు లేదు. ఏవో మందులిస్తున్న డాక్టరు ఎప్పుడూ ఏదో జెప్తడు గని నాకు నమ్మిక పోతుంది. ఆ మందులు పనిజేస్తలేవనిపిస్తుంది. ఇగ పట్నం రాక తప్పేటట్టులేదు. ఎట్లెట్ల రావాలే? ఏం జెయ్యాలే? నువ్వుండతానికి ఆ 'ఎర్రగడ్డ' టి.బి. దావఖాన ఎంత దూరముంటది? తమ్మున్ని ఈడనే ఉంచి రావాల్నా? మల్ల ఎప్పడొస్తం? నువ్వు రాకుంటనైతే సచ్చినా నేనీ ఊరికి రాను. నీ ఉత్తరంల రాసినవ్ చీరెలు, షూటరు కొన్ననని రాంగనే నేను నీకు షూటరు కొనిస్త. తమ్మునికి కొందాం.

అంతంత మాత్రం ఉన్న నీళ్లను జూస్కొని నాలుగైదు మల్లకే మొల్క అల్కుతున్నరు బావు లున్న రైతులు. మనకున్నదీ చింత చెట్టే కాయ బాగానే పట్టింది. తెంపి తొక్కుకోసం ఇంత తొక్కిద్దామనుకున్న గని కాలు నొప్పి, ఈ నడుమ జెరం, నాయిన గట్లుండె.

ఇది కార్తీకమాసం. అనురాధకార్తి ఎల్లుండో ఆవ లెల్లుండో పున్నం గావొచ్చు వెన్నెల విరజిమ్ముతుంది. పదిపన్నెండు రోజులసంది ఏడికి పనికి పోతే ఇంటి దెగ్గర్కేనాయె అన్నీ నా మీద ఆలోచనలే ఐనా ఉత్తరం రాసే సత్తువ, ఓపిక లేకుండే. ఇప్పుడు బాగానే ఉన్న. జెరం లేదు గని జెర్ర కాలు నొప్పుంది. ఎట్ల అంటున్నవో గద చెప్త సూడు.

రామచంద్రా రెడ్డి ఇంటికి దీపావళి నోములకు ఒచ్చిన. ఆయిన చిన్నచెల్లె ముగ్గురు పిల్లల తల్లి సావిత్రమ్మతోటి ఆమె మొగుడు చాపటెద్దులెక్కుం టడు ఆడుగూడ ఒచ్చిండు.ఊర్ల కొచ్చినప్పటిసంది ఆనికి ఈదుల్ల, తాళ్ళల్ల, కటికె ఇండ్లపొంటి సారకోసం తిరుగుడే గని ఇంకోపని లేదు. ఇజ్జ తులేదు. అంత పెద్దపటేలు అన్ని బుడ్డపైసంత ఆదువుల పెట్టుకోలె. ఇట్ల చెట్లపొంటి, ఇండ్ల పొంటి తిర్గక ఒకతావ కూసోని ఎవ్వనితోనన్న తెప్పిచ్చికొని తాగొచ్చుగదా ఆడు అట్ల జెయ్యతే. ఏమైతేంది రామచంద్రరెడ్డి నీల్గుడంత ఏట్లగలి సేటట్లు జేసిండు. తిట్టినా, గొట్టినా బావనాయె. ఇంట్లేసి తాళం బెట్టలేక, నవ్వుడు జెయ్యక తోకమట్ట జాడియ్యి 'అంటె సెల్లె బాధ పడి ఏడుస్తదేమోనని కక్కకుంట మింగకుంట ఉన్నడు. ఆని కాలు పట్టుకొని గుంజితే సూరువట్టుకుని యాల్లాడెట ట్టున్న'దనుకున్నడు. ఆడు తాగుడు, బాటల సొలుగుకుంట పాటలు పాడుడేగాదు. ఊరిల ఏ పోరి ఎక్కడుంది? ఏ రాత్రి దేని దెగ్గరికి పోదా మని, మూతనాకులోడు ఎవడన్న ఉంటే దేవన్న తెస్తే బాగుండునని జూస్తుండు.

దీపావళి ఎల్లిన మరువాడు మేము రేగులకుంట వొంపుల కంది చేను కొయ్య పోయినం. పట్టపగలు ఈదుల్లకెల్లి బాగదాగి ఇద్దరు ఊరి తాగుబోతుల నెంటేసుకొని మేం కందిసేను కోస్తున్న సేలకే ఒచ్చిండు. ముస్సు ముస్సు మంటుండు. అన్ని జూసి చేనుకవుతల గడ్డికోస్తున్న పనులే భయం తోటి ఉర్కుడు పెట్టినయ్. ఆడు నా పేరే ఆడు గుకుంట చేల కొస్తుండు. ఆనికి నేను దూరం సుట్టానైనా ఒరుసకు కోడల్ని. అందుకే అంటరేమో 'కప్పకు తోకలేదు కాపోనికి ఒరుస లేదని' ఆడు వన్నెందుకు అడుగుతుండని " ఆ ఏంది? నేను ఇక్కడ్నే వున్న" అన్న. "ఆడు తెమగోడు లేడు గదనే! నా దెగ్గర్కి రా! అనుకుంట మీదికి రాపట్టే. నేను నోరు దెర్సిన. ఈనికి ఎవలో చెప్పే పంపింద్ర నిపిచ్చింది. ఐనా ధైర్యం జెడలే. "ఏమంటున్నవురా లం...కొడుకా" అని నోటికొచ్చినట్టు తిట్టుకుంట కాలు చెప్పదీసి బలం కొద్దీ మీదికి ఇసిర్న. అది సక్కగ మొఖం మీదనే పడ్డది. గట్టిగా తాకిందేమో జెర్రసేపు కండ్లు దెరువలే. ఐనా మీదికొస్తుండు. ఇంక ఆల్చం చెయ్యక ఆడోల్లమందరం సుట్టు ముట్టి తిట్టుకుంట, ఊంచుకుంట, తన్నుకుంట ఆ కందిసేలేసి ఈవు మెదిగేసినం. ఇదిజూసి ఆని ఎంటున్న ఇద్దరు ఎన్కకు మర్లి ఉర్కవట్టిరి. ఆళ్లు ఇప్పడే పోతే కత అడ్డం తిరుగుతదనుకున్నరేమో సేలపని జేస్తున్న మొగోళ్లు ఆళ్ళిద్దర్ని ఆపి కూసో పెట్టింరు. ఊరంత తుప్ప తుప్ప ఉంచింది. ఆశో అప్పడాన్ని తంతుంటే చెప్పలేని నా ఎడమకాలుకు కందికొయ్య దిగింది. నెత్తురు బాగ్గ కారింది. అది తెల్లారి వాసి జెరమొచ్చింది. రామచంద్రరెడ్డి ఇసం వురుగు మల్ల ఏమన్న జెయగలడని మన ఆడకట్టోళ్ళు, గొల్ల, కుర్మ, మాల, మాదిగ, పాకలి, మంగలి అనకుండా ఉన్న సంఘపోళ్లంత వారం రోజుల సంది కావలున్నరు. జెరంతోని నేనువంటే ఆడిగద్దలంత ఒకకులమని లేక 'అక్కా అక్కా' అనుకుంట ఒంట చేసిపెట్టింద్రు. మా నాయిన గూడ కుతాల్‌గ దిన్నడు. ఎన్కశీరి తెలిసింది. అది జరిగిన తెల్లారే పెద్దపటేలు కచ్చురం గట్టిచ్చి సెల్లెనూ, బావనూ, పిల్లల్ని పంపిచ్చేసిండట.

డాక్టరు రంగారావు నాకు సూదిమందిచ్చి, గోలీ లిచ్చి, కాలుకు పట్టిగట్టి నీళ్లల్ల తడుపొద్దన్నడు గని నిన్న కాలు తడవక తప్పలేదు.

నీకు తెల్సుగద ఈ కాలంల కామగుకాయ తెంపి ఎండవెట్టి అమ్ముతం. గట్లపొంటి, బావుల పొంటి, ఓడికలెంట కాస్గ సెట్లుంటయాయె. నిన్న పొద్దూకంగ వులిచెర్లబాయి దెగ్గరికి సలిసలి పెడు తుంది ఇన్ని పిడుకనువ్వలన్న ఏరుకొద్దామని జెర్రకాలు పొందపెట్టొస్తుందని పోయిన. మాలోళ్ల పిల్ల హనుమండ్ల పోశమ్మ బిడ్డె కామక్కాయ తెంపుకుంట అట్లే కాలు జారి బాయిల పడ్డది. పక్కకున్న ఇంకో గద్ద దానికన్న శిన్నది 'సచ్చె సచ్చే' అంట ఏడుస్తుంది. అప్పటికే అది నీళ్లల్ల కింద మిద్దైంది. ఒక్కు ఉరుకు ఉరికి బాయిల దమ్మున దుంకిన ఇంకొక్క మునుగు మునిగితే అది మల్ల మీదికి దేలకపోవు. అట్లనే నెత్తెంటికెలు వట్టి లేపి ఒడ్డుకీడ్చిన. బాయి బత్కమ్మొలే ఎల్లి పార్త లేకున్నా నిండనే వున్నయి. దాన్ని బాయిగడ్డ మీదేసి నీళ్లు గక్కిస్తుంటె అప్పుడు జనం గుమ్మి గూడ వట్టింద్రు. ఆపోరి వందరు తిట్టుడే. 'పిల్ల

పావం గాపాడి' వుణ్యం గట్కున్నవ్ ఒసంతమ్మ' అంట అల్లు ఈల్లు అనవట్టిరి. కాలు సిమ్మ సిమ్మ అంటుండే నూసుకున్న మల్ల అది బొల్ల బొల్ల నెత్తురు కారవట్టింది. మంటలేస్తలేదు. ఆ పిల్ల పావం గాపాడివందుకేమో గాయ్యం నల్లగనే ఉంది. రాత్రి జెరం ఏం రాలే. ఇయ్యాల రోజంత నిమ్మలంగనే వుంది. అందుకే నీకు రాసెటంత ఓపికుంది.

చంద్రం! ఈపారి నా కతే నీకు రాసివ. నిజం జెప్పాల్నంటే ఈ పాడు వద్తున్న ఊర్లల్ల ఉన్న ప్రతొక్కరి కధ ఇంకోరి కథలెక్కనే ఉంటది. ఊరిలున్న ఒక్కొక్క ముసలి మనిషితోటి మాట్లాడితే ఆల్ల బతుకంత బాధలేననిపిస్తయి. ఆళ్ళు ఏ ఆశతోటి, ఎట్ల బతుకాలామనుకుంటున్నరో తెల్వదు. బతకాలె గద అని తిండికోసం తిప్పల వడ్తదనిపిస్తది. పెద్ద పెద్ద పటేండ్లు తిందాం గదా అనే బత్కుతరు.

ఇగ మన సంసారంల కొత్తాం. నాయినకు



ఇంకింత కాలం ఈడనే వుంచితే బత్కడు. మొన్న నేను జెరం ఉన్నప్పుడు నెత్తురు కక్కిండట, మల్ల బాగ జెరమొచ్చింది. నెత్తురు గక్కినట్టు నాకు చెప్పొద్దని తమ్మని తోటి అన్నడట. మల్ల నువ్వు నాయినతోటి అనొద్దని అదు నా తోటి అన్నదు. ఏది ఎట్లున్నా పట్నంల ఈనను దావఖాన లేసి చూపిచ్చుకుంట ఎంతకాలముండాల్నో? ఎక్కడుండాల్నో? ఏదీ నాకు తోస్తలేదు. మననంత ఉడిదిల వద్ద ఎలుక లెక్క ఉంది. నువ్వు రమ్మంటే ఉన్న ఈ వనులనమ్మి తట్టబుట్ట సర్దుకొని తమ్మని, నాయినను తోల్కొని ఒస్త. ఇల్లు గూడ అమ్మేసి రమ్మంటవా? చెవ్వనురి? నాయినకు తక్వకాంగనే మల్లొస్తే ఏడుంట మనిపిస్తుంది ఇల్లు అమ్మాల్నంటే. నీ ఉత్తరంల అన్ని రాయాలె. నువ్వెట్ల జెప్తె అట్లా జెస్త. ఒస్తే ఏడ దిగాలే బస్సు? ఏడుంటే బాగుంటది? అన్నీ నువ్వే జెప్పాలె.


ఇంకా ఎన్నో ముచ్చట్లున్నయ్. మనం కలిసినంక మాట్లాడుకుందాం. ఏ మాత్రం ఆల్సం చేయకుంట దబ్బున ఉత్తరం రాస్తవని...


కొండకెదురు జూసినట్టు వెయ్యికండ్లతోటి సూస్త

నీ

వసంత,

20.11.'80.






ప్రేమోత్సవం

ఉత్సవ్ చిత్రంలో రేఖ పక్కన చారుదత్తుడిగా పరిచయమయిన శేఖర్ సుమన్ ఇప్పుడు టి.వీలో మెగాస్టార్. అతనికి లింకుల సంఖ్య అనేకానేకం. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగ నలుగురితో. తమాషా ఏంటంటే వీరెవ్వరితోనూ అతను శృంగార సంబంధం పెట్టుకోలేదు. పైగా ఒకమ్మాయి చెప్పిందే మరో అమ్మాయి దగ్గరా చెప్ప తెగ ట్రిక్కులను ఉపయోగిస్తాడట.




ఈ దిగువ ప్రశ్నలకు సమాధానములను పోస్టుకార్డుపై వ్రాసి
7 రోజులలోగా పంపండి.

(1) భారతదేశంలో ఓటు వేయుటకు వయస్సు: ----------------
21 సం./ 18 సం.

(2) భారతదేశంలో అతి ప్రాముఖ్యంగల మత ప్రదేశం: ----------
తిరుపతి/ వైష్ణదేవి

(3) భారతదేశంలో అతి ప్రాముఖ్యంగల కొండ ప్రాంతం: ---------
ఊటీ/ డార్జిలింగ్

(4) నూతనముగా ఎన్నుకోబడిన ప్రభుత్వం పూర్తి కాలం ఆఖరి వరకు పరిపాలిస్తుందా? --------------------------
అవును/ కాదు

Send Your entry to: **CHOICE INDIA** (716)
S-3 ANKUR ENCLAVE, DELHI - 110 094